మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

● పరకాల అంబేద్కర్ సెంటర్‌లో పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



పరకాల, నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో పరకాల పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ఎస్సై రణధీర్ పలు కీలక సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలకే ప్రమాదకరమని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అదేవిధంగా సరైన నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై సూచించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.